సాక్షి
శ్రీకాకుళం

ఆదివారం । 5 । ఫిబ్రవరి । 2023



పశువుల శాలల దగ్ధం

దబ్బపాడులో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. నాలుగు పశువుల శాలలు కాలిపోయాయి.

- 8లో



పీడీఎస్ బియ్యం పట్టివేత

అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. కోష్టలో దాడులు చేశారు.

- 8లో

'ఎక్కువ కేసులు రాజీ కావాలి'

శ్రీకాకుళం పాతబస్టాండ్ రానున్న లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా ఎక్కువ కేసులు పరిష్కరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు అన్నారు. ఈ నెల 11న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌పై ఆయన జిల్లాలో వివిధ కోర్టుల న్యాయమూర్తులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించాలని సూచించారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

శ్రీకాకుళం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 089422-27678 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఇచ్ఛాపురం	రూ. 930/-	శ్రీకాకుళం	రూ. 780/-
పలాస	రూ. 920/-	ఆమదాల వలస	రూ. 600/-
టెక్కలి	రూ. 810/-	ఎచ్చెర్ల	రూ. 680/-
పాతపట్నం	రూ. 745/-	నరసన్నపేట	రూ. 525/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

జాతీయ పోటీలకు జశ్వంత్ ఎంపిక



జశ్వంత్

సంతబొమ్మాళి: దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి టెన్ని కాయిట్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే నెలలో జరగనున్న జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని డోల సూర్యకాంతం పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కె.వీరభద్ర రావు, ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి, భవాని, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, మార్కండేయులు, సీఆర్‌పీ గిరి, రోజా దయాసాగర్, శివ, పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

డ్రైవింగ్ శిక్షణ ప్రారంభం

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ శ్రీకాకుళం కాంప్లెక్స్‌లో అర్హత, ఆసక్తి గల ఔత్సాహిక యువతకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు ప్రజా రవాణా అధికారి ఎ.విజయ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ శ్రీకాకుళం హెవీ డ్రైవింగ్ స్కూల్‌లో ఇప్పటికే 11బ్యాచ్‌లు దిగ్విజయంగా పూర్తయ్యాయని, 12వ బ్యాచ్ ఫిబ్రవరి మూడో వారంలో ప్రారంభమవుతుందని తెలిపారు. ఏపీఎస్‌ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్‌లో డ్రైవింగ్‌తో పాటు మెకానికల్ వర్క్, యోగా, ఫస్ట్ ఎయిడ్‌తో పాటు ట్రాఫిక్ నియమ నిబంధనలు కూడా నేర్పిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 99630 91999, 73829 21920 నంబర్లను సంప్రదించాలని కోరారు.

రాజమ్మ తల్లి జాతర ప్రారంభం



జాతరకు హాజరైన పోలీసులు

గార: వత్సవలస రాజమ్మ తల్లి జాతర శనివారం సాయంత్రం మొదలైంది. దాసుళ్లు అమ్మవారి పుట్ట వద్దకు వెళ్లి పూజలు చేశారు. దీంతో యాత్ర మొదలు కాగా దూర ప్రాంతాల నుంచి భక్తులు వత్సవలస చేరుకున్నారు. ఈ జాతర నాలుగు వారాలు జరగనుండగా, తొలి వారానికి పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎస్ఐ ఎం.మధుసూదనరావు ఆధ్వర్యంలో 120 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే వాహనాలు తూలుగు మీదుగా వత్సవలస చేరుకుంటాయని, తిరిగి శ్రీకూర్మం మీదుగా వెళతాయని, కచ్చితంగా వన్‌వే రూల్స్ పాటించాలని పోలీసులు తెలిపారు.

ఒక కుటుంబం.. నలుగురు జడ్జిలు



చల్ల చంద్ర కిషోర్

కొత్తూరు: కొత్తూరు మండలం ఆకుల తంపర గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి న్యాయమూర్తులుగా పనిచేసే అవకాశం లభించింది. గ్రామానికి చెందిన చల్ల చంద్రకిషోర్ తెలంగాణ రా ష్ట్రం వికారాబాద్ జిల్లా ఒకటో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు విడుదల చేసింది. ఈయన ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా మొబైల్ కోర్టులో ఏపీపీగా పనిచేస్తున్నారు. చంద్ర కిషో ర్ తమ్ముడు చల్ల పవన్ కుమార్ తిరుపతిలో జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్నారు. పవ న్ కుమార్ భార్య చల్లా నాగసింధూర విశాఖపట్నంలో సబ్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్నా రు. చంద్రకిషోర్, పవన్ కుమార్‌ల తండ్రి చల్ల భుజంగరావు ఉమ్మడి రాష్ట్రం రంగారెడ్డి జిల్లా జడ్జిగా పనిచేసి రిటైరయ్యారు. మారుమూల గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు ఇలా ఉన్నత ఉద్యోగాలు సాధించడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చక్రాల కింద చితికిన బతుకులు



రోడ్డుపై మృతదేహాలు (ఇన్‌సెట్లో) ప్రమాదానికి కారణమైన లారీ

- లారీ ఢీకొని నలుగురు మహిళల మృతి
- ఉపాధి పనికి వెళ్తుండగా దుర్ఘటన
- శోక సంద్రంలో మండాది గ్రామం

చాన్నాళ్లుగా ఆ దారిలోనే వారు నడుస్తున్నారు. నిత్యం ఆ రోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. అదే రహదారి వారికి మృత్యుదారి అవుతుందని ఊహించలేకపోయారు. రోడ్డు అంచున, అది కూడా ఎడమ వైపునే నడుస్తున్నా.. దారి కాచిన మృత్యుదేవత వారిని కనికరించలేదు. లారీ రూపంలో వచ్చి నలుగురిని కబళించేసింది. బ్రేకుల పక్కన చెప్పులు ఉంచి బండి నడిపే డ్రైవర్ దురలవాటు, కలిసి కబుర్లు చెప్పుకుంటూ పనులకు వెళ్లే మహిళల అలవాటు కలగలిపి రోడ్డును రక్తసిక్తం చేశాయి. ఆమదాలవలస మండలం మండాది గ్రామంలో లారీ ఢీకొట్టి నలుగురు ఉపాధి వేతనదారులు దుర్మరణం పాలయ్యారు.

ఆమదాలవలస/ఆమదాలవలస రూరల్:

ఆమదాలవలస మండలం శ్రీనివాసాచార్యుల పేట పంచాయతీ, మండాది గ్రామం కన్నీరుమున్నీరవుతోంది. గ్రామానికి చెందిన నలుగురు మహిళలు ఉపాధి పనులకు వెళ్తూ శనివారం ప్రమాదానికి గురి కావడంతో ఊరు ఉలిక్కి పడింది. ఆమదాలవలస ఎస్ఐ వై.కృష్ణ తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం..

మండాది గ్రామానికి చెందిన ఉపాధి హామీ వేతనదారులు ఊరిలోనే చెరువు వద్ద ఉపాధి పనులు చేస్తున్నారు. రోజూ పనికి వెళ్లి మధ్యాహ్న భోజనానికి ఇంటికి వచ్చి తిరిగి నడుచుకుంటూ పనిలోకి వెళ్లడం వీరికి అలవాటు. ఆ అలవాటు ప్రకారమే శనివారం కూడా వేతనదారులు మధ్యాహ్నం భోజనాలు అయ్యాక శ్రీకాకుళం నుంచి పాలకొండ వెళ్లే సీఎస్పీ రోడ్డు మీదుగా నడుచుకుంటూ చెరువుకు వెళ్తున్నారు. అదే సమయంలో విజయనగరానికి చెందిన లారీ (ఏపీ35వై6111) విజయనగరం నుంచి ఒడిశాలోని కాశీనగర్ వైపు వెళ్తూ అతివేగంగా దూసుకు వచ్చింది. రోడ్డు అంచున ఉపాధి వేతనదారులు నడుస్తున్నా.. ఏ మాత్రం స్పీడు తగ్గకుండా వచ్చి అమాంతం వారిని ఢీకొట్టింది. ఘటనలో మండాది గ్రామానికి చెందిన మురువందల పాపమ్మ (52), అంబటి సత్తెమ్మ(55), కురమాన లక్ష్మి(48) అక్కడికక్కడే మృతి చెందారు. అమలాపురపు గౌరమ్మ(55) తీవ్రంగా గాయపడగా.. ఆమెను వెంటనే స్థానికులు 108 సాయంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో మండాది కన్నీరుమున్నీరైంది. మృతులంతా మహిళలు కావడం, అందరివీ నిరుపేద కుటుంబాలు కావడంతో విషాదాన్ని వారు తట్టుకోలేకపోయారు. ప్రమాదం సమాచారం అందిన వెంటనే రోడ్డుపైకి పరుగులు తీశారు.

నిర్లక్ష్యమే కారణం..



ఘటనా స్థలంలో మృతదేహాలు

లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణాలు బలైపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. లారీ బ్రేక్ కింద తన చెప్పు ఉండిపోవడంతో బ్రేక్ వేయలేకపోయానని, రోడ్డుపై ఎక్కువ మంది జనాలు కనిపించడంతో ఎటు తిప్పాలో తెలియలేదని డ్రైవర్ పోలీసులకు చెప్పాడు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, ఎంపీటీసీ ప్రభాకరరావు సహాయక చర్యలు అందించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంఘటనా స్థలాన్ని శ్రీకాకుళం డీఎస్పీ మహేంద్ర, సీఐ ఆదాం, ఎస్ఐ వై.కృష్ణలు పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాలను శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

అతను ఇక ఒంటరి

అంబటి సత్తెమ్మ (55) వ్యవసాయ పనులు చేసుకుంటూ వచ్చిన కూలి డబ్బులతో కుటుంబాన్ని పోషిస్తున్నారు. సత్తెమ్మ భర్త పోతురాజు వృద్ధాప్యంతో పని చేసే స్థితిలో లేకపోవడంతో కుటుంబ భారమంతా ఆమె భుజానికెత్తుకున్నారు. సత్తెమ్మకు లక్ష్మీ అనే కుమార్తె ఉంది. కుమార్తెకు వివాహం చేయడంతో మండాది గ్రా మంలో ఇద్దరు భార్యాభర్తలు మాత్రమే ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు సత్తెమ్మ ను మృత్యువు తీసుకెళ్లిపోవడంతో భర్త ఒంటరివారైపోయారు. ఇప్పటివరకు అన్నీ దగ్గరుండి చూసుకున్న భార్య ఇలా దూరం కావడంతో ఆయన కుమిలిపోతున్నారు.

ఆధారం పోయింది..

మురువందల పాపమ్మ (52)ది నిరుపేద కుటుంబం. భర్త అప్పారావు వృద్ధుడు కావడంతో పాపమ్మ కూలి పనులు చేసుకుంటూ కు టుంబాన్ని నెట్టుకువస్తున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు. వీరిలో ఇద్దరి కుమార్తెలకు వివాహం కాగా.. మూడో కుమార్తె డిప్లమా చదువుతోంది. చిన్న కుమార్తె చదువు కోసం వ్యవసాయ పనులు చేసుకుంటూ నెట్టుకొస్తున్నారు. కుమార్తె చదువు, భర్త అప్పారావు వైద్య ఖర్చులకు ఆధారమైన పాపమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోతోంది.

కుటుంబమంతా వలస పక్షులే..

కురమాన లక్ష్మి (48) వితంతువు. ఈమెకు రామారావు, లక్ష్మణరావు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరూ వలస వెళ్లిపోయారు. మనవరాళ్లతో లక్ష్మి ఊరిలోనే ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదం రూపంలో వచ్చిన మృత్యువు లక్ష్మిని కబళించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ఆమే పెద్ద దిక్కు..

అమలాపురపు గౌరమ్మ (55) భర్త చనిపోగా కొడుకుతో పాటే ఉంటున్నారు. పింఛన్ డబ్బుతో పాటు కూలి పనులకు వెళ్తూ ఇలా కుటుంబ పోషణకు సాయపడుతోంది. ఈ కుటుంబానికి ఆమే పెద్ద దిక్కు. రోడ్డు ప్రమాదంలో ఆమె చనిపోవడంతో కుటుంబ సభ్యులంతా శోకంలో మునిగిపోయారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ఎస్పీ ఔదార్యం

శ్రీకాకుళం క్రైమ్: శ్రీకాకుళంలోని ఫుట్‌పాత్‌పై కుష్టు వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని ఎస్పీ జీఆర్ రాధిక చూసి చలించిపోయారు. అతనికి వైద్య సేవ లు అందించేందుకు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. ఎచ్చెర్ల మండలం ధర్మవరం గ్రామానికి చెందిన సాకిపల్లి రామారావు కొంతకాలంగా కుష్టువ్యాధితో బాధపడుతున్నారు. కుటుంబసభ్యులంతా ఆయనను దూరం పెట్టారు. టూటౌన్ పరిధిలోని దామోదరం సంజీవయ్య పార్క్ వద్ద నిస్సహాయ స్థితిలో ఉండటంతో ఎస్పీ రాధిక ఆయన పరిస్థితి చూసి రెండో పట్టణ పోలీసు అధికారులతో మాట్లాడి తక్షణ వైద్యం కోసం ఆస్పత్రికి తరలించాలని ఆదేశించారు. రిమ్స్ సిబ్బంది ఆయనను పరిశీలించి మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. ఈ విషయాన్ని పోలీసులు రోగి కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేసి, చికిత్స కోసం ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఆస్పత్రికి వెళ్లిన వారిలో ఎస్ఐ వెంకటేష్ సిబ్బంది ఉన్నారు.

ఎస్పీ ఆదేశాలతో రిమ్స్‌లో దగ్గరుండి వైద్య పరీక్షలు చేయిస్తున్న టూటౌన్ ఎస్ఐ వెంకటేష్



● ప్రతిభకు సాక్షి..



సాక్షి ప్రీమియర్ లీగ్ అదరహో అనిపించింది. బౌలర్లు, బ్యాటర్లు, ఫీల్డర్ల విన్యాసాలకు వేదికైంది. ఈ టోర్నీలో సీనియర్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ చూపిన శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. స్పీకర్ తమ్మినేని సీతారాం హాజరై విజేతలను అభినందించారు. - 8లో



మన వేడుక లోకం చూడగా..

పర్యాటకం.. గ్లోబలోత్సాహం

- సిక్కోలుకు గ్లోబల్ ఖ్యాతి
- మినిస్ట్రీ ఆఫ్ టూరిజం ఉత్సవ్ యాప్‌లో మన ఉత్సవాలు
- దేశ, విదేశాల పర్యాటకులను ఆకుట్టుకునే యత్నం
- జిల్లాలోని ప్రధాన జాతరలను ఉత్సవ్ యాప్‌లో నిక్షిప్తం చేస్తున్న అధికారులు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం:

పర్యాటక శాఖ సిక్కోలును ప్రపంచానికి చూపిస్తోంది. మన ఉత్సవాల వైభవాన్ని దేశ విదేశాలకు చూపించి పర్యాటక రంగానికి ఊపిరి లూదుతోంది. ఉత్సవ్– మినిస్ట్రీ ఆఫ్ టూరిజం యాప్‌లో జిల్లాలోని ప్రధాన ఉత్సవాల సమగ్ర వివరాలను అప్‌లోడ్ చేసి ప్రపంచానికి తెలియజేసేందుకు చర్యలు తీసుకుంది. ఉత్సవాలు జరిగే సమయం, ఆ రోజు ప్రాధాన్యత, ఉత్సవ విశిష్టతను యాప్‌లో పొందుపరిచి దేశ, విదేశాల నుంచి పర్యాటకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది.







మౌలిక సదుపాయాల కల్పన..

పర్యాటకంగా జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం నడుం బిగించింది. అందులో భాగంగా మౌలిక సాకర్యాలను కూడా కల్పిస్తోంది. రాష్ట్రంలో అత్యధిక పర్యాటకులు వచ్చే మూడో జిల్లాగా ఖ్యాతి గడించిన సిక్కోలును ప్రపంచ స్థాయిలో ప్రమోట్ చేసే పనిలో పడింది. ఇప్పటికే అత్యధికంగా భక్తులు వస్తున్న అరసవల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం ఆలయాల వద్ద ఏర్పాటు చేసేందుకు హెల్ప్‌డెస్క్‌లను మంజూరు చేసింది. ఈ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసే భవనంలోనే కంటైనర్ తరహా నిర్మాణం చేపట్టి పోలీస్ అవుట్ పోస్టు, రెస్టారెంట్లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంది. అదే విధంగా జాతీయ రహదారికి అనుకుని ఉన్న తాళ్లపాలెంలో పక్కా సౌకర్యాలతో కూడిన వేసైడ్ ఎమినిటీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు అడుగులు ముందుకేస్తోంది. తీర ప్రాంతంలోని దిబ్బపాలెం, మత్స్యలేశంలో బీచ్ డెవలప్‌మెంట్ చేపట్టేందుకు ప్రణాళికలను రూపొందించింది.

ఉత్సవాలు నిక్షిప్తం..

ఒకవైపు జిల్లాలో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా మరోవైపు ఇక్కడ వైభవం, ఖ్యాతి, విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేందుకు కూడా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా జిల్లాలో ఏటా జరిగే ప్రధాన ఉత్సవాలను కేంద్ర టూరిజంకు చెందిన ఉత్సవ్ యాప్‌లో పొందుపరిచే ప్రయత్నాలు చేస్తున్నారు. అరసవల్లి రథసప్తమి ఉత్సవం, శ్రీముఖలింగం చక్రతీర్థ స్థానం, మహాశివరాత్రి వేడుకలు, శాలిహుండం జాతర, కమ్మ సిగడాం మహాలక్ష్మి జాతర, శ్రీకూర్మంలో పౌర్ణమి రోజున జరిగే డోలోత్సవం, ఇచ్ఛాపురం స్వేచ్ఛావతి అమ్మవారి జాతర, ఇచ్ఛాపురం పీర్లకొండ ఉత్సవం, మందస వాసుదేవ పెరుమాళ్ బ్రహ్మోత్సవాలు, ఆమదాల వలస సంగమయ్య జాతర, కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి జాతర, పాతపట్నం నీలమణి అమ్మవారి జాతర తదితర ప్రధాన ఉత్సవాల విశిష్టతలను మినిస్ట్రీ ఆఫ్ టూరిజానికి చెందిన ఉత్సవ్ యాప్‌లో అప్‌లోడ్ చేసి శాశ్వతంగా ఉంచనున్నారు.



రూట్‌మ్యాప్‌తో సహా..



- ఈ ఉత్సవాలకు హాజరవ్వాలంటే బస్సు, రైళ్లు, విమానాల ద్వారా ఎక్కడి నుంచి ఎలా రావాలి తదితర రూట్ మ్యాప్ కూడా యా ప్‌లో పెట్టనున్నారు. దీని వల్ల రాష్ట్రంలోనే కాదు దేశ, విదేశాల నుంచి ఆ యాప్‌లో ఉన్న ఉత్సవాలు జరిగే సమయానికి వచ్చే అవకాశం ఉంటుందని పర్యాటక శాఖ భావిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉండే ఉత్సవ్ యాప్ ద్వారా జిల్లా ప్రధాన పండగలకు సంబంధించి సమగ్ర వివరాలు పర్యాటకులకు అందుబాటులో రానున్నాయి.
- యాప్‌లో కనిపించే సమాచారంతో పర్యాటకులు నిర్దేశిత సమయానికి వచ్చే అవకాశం ఉంటుంది.
- ఈ మేరకు ప్రధాన ఉత్సవాల డేటా సేకరించి, యాప్‌లో అప్‌లోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యామని జిల్లా పర్యాటక శాఖ అధికారి నారాయణరావు 'సాక్షి'కి చెప్పారు.



క్లుప్తంగా

పశువుల శాలలు దగ్ధం


దగ్ధమవుతున్న పశువుల శాలలు

ఎల్.ఎన్.పేట: అగ్ని ప్రమాదంలో నాలుగు పశువుల శాలలు దగ్ధమయ్యాయి. ఈ సంఘటన దబ్బపాడు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. దబ్బపాడు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న పశువుల శాలలు కాలిపోతున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు తక్షణమే మేల్కొని సంఘటనా స్థలానికి పరుగున చేరుకున్నారు. శాలల్లో ఉన్న ఏడు పాడి ఆవులను బయటకు తీసుకురావడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే అప్పటికే మంటలు భారీగా వ్యాపించడంతో అదుపు చేయలేకపోయారు. ప్రమాదంలో నూనెల లచ్చయ్య, మెండ సూర్యారావు, మెండ బైరాగిలకు చెందిన పశువుల శాలలు కాలిపోయాయి. ఎవరో కావాలనే నిప్పటించారని బాధితులు సరుబుజ్జిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి వెళ్లి పరిస్థితి పరిశీలించామని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కూటికుప్పల కృష్ణప్రసాద్ చెప్పారు.

ఆదిత్యుడ్ని దర్శించుకున్న ఎస్పీ దంపతులు


ఎస్పీ దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని విజయనగరం చింతలవలస ఐదో బెటాలియన్ ఎస్పీ విక్రాంత్ పాటిల్, జిల్లా ఎస్పీ ఎం.దీపికాపాటిల్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఈవో వి.హరి సూర్యప్రకాష్, అర్చకులు ఇప్పిలి రంజిత్ శర్మలు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు.

పోరు ముగిసింది

- ఉత్సాహ భరితంగా సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ
- సీనియర్స్ విభాగంలో చాంపియన్ శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజ్, రన్నరప్‌గా టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్
- జూనియర్స్ విభాగంలో పలాస ప్రభుత్వ జూనియర్ కాలేజ్, రన్నరప్‌గా టెక్కలి ఐతమ్ పాలిటెక్నిక్
- స్పీకర్ తమ్మినేని చేతులమీదుగా విజేతలకు ట్రోఫీల బహూకరణ


ప్రసంగిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

శ్రీకాకుళం న్యూకాలనీ:

క్రికెట్ పోరు ముగిసింది. సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉత్సాహ భరితమైన వాతావరణంలో హోరాహోరీగా సాగిన సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ శనివారంతో ముగిసింది. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానం వేదికగా జరిగిన ముగింపు, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల అభివృద్ధి కోసం మీడియా చూపిస్తున్న చొరవ ప్రశంసనీయమని కొనియాడారు. క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపేందుకు ఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. వాస్తవానికి క్రీడాకారులే దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. సాక్షి శ్రీకాకుళం యూనిట్ బీఎం బీజేజీవీఆర్ స్వామి ఐదు రోజులు జరిగిన ఎస్‌పీఎల్ టోర్నీ విశేషాలను వివరించారు. పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వివిధ రంగాల్లో సాక్షి అందిస్తున్న సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎంవీ సత్యన్నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఎ.మోహన్‌రాజ్, ఏవో ఎస్.సూర్యప్రకాష్, జిల్లా పీఈటీ సంఘ నాయకుడు మొజ్జాడ వెంకట రమణ, సాక్షి బ్యూరో చీఫ్ కె.శివశంకర్, ఎడిషన్ ఇన్‌చార్జ్ కె.రాజా, సాక్షి యూనిట్ వివిధ విభాగాల ఇన్‌చార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు. గజల్స్ డాక్టర్ మంతెన వాసుదేవ ఆచారి వ్యాఖ్యాతగా వ్యవహరించి కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.

చాంపియన్లుగా శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజ్, పలాస జీజే కాలేజ్

సాక్షి ప్రీమియర్ లీగ్ మెగా క్రికెట్ టోర్నీలో సీనియర్స్ విభాగంలో చాంపియన్‌గా శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్) కళాశాల జట్టు, రన్నరప్‌గా టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ (ఐతమ్) కాలేజ్-ఏ టీం నిలిచాయి. జూనియర్స్ విభాగంలో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల చాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకోగా, టెక్కలి ఆదిత్య పాలిటెక్నిక్ (ఐతమ్) కాలేజ్ రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఎస్‌పీఎల్ ఫైనల్స్ పోటీలను తిలకించేందుకు వచ్చిన యువత, విద్యార్థులతో క్రీడా మైదానం కళకళలాడింది. క్రీడాకారులు సైతం రెట్టించిన ఉత్సాహంతో పోరాటపటిమ చూపారు. ఇదిలా ఉండగా ఇక్కడ విజేతలుగా నిలిచిన జట్లు త్వరలో విశాఖపట్నంలో జరిగే రీజనల్‌స్థాయి ఎస్‌పీఎల్ క్రికెట్ టోర్నీలో ప్రాతినిధ్యం వహించనున్నాయి. అక్కడ విజేతలుగా నిలిస్తే విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తాయి.


సీనియర్స్ రన్నర్స్ టెక్కలి ఐతమ్ ఇంజనీరింగ్ కాలేజీ-ఏ జట్టు

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP
SPL
SAKSHI PREMIER LEAGUE


జూనియర్స్ విన్నర్స్ పలాస జీజే కాలేజీ జట్టు

ఫైనల్స్ మ్యాచ్‌లు సాగాయిలా..

సీనియర్స్ విభాగంలో 'ఆర్ట్స్ కాలేజ్' విజయభేరి..

ఏ-గ్రౌండ్‌లో సీనియర్స్ విభాగంలో జరిగిన పోరులో టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్ కాలేజ్-ఏ జట్టుతో జరిగిన అమీతుమీ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్) కళాశాల జట్టు 5 వికెట్ల తేడాతో విజయభేరి మోగించి ఎస్‌పీఎల్ టైటిల్‌ని అందుకుంది. తొలుత టాస్ గెలిచిన శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజ్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ మొదలుపెట్టిన ఐతమ్ ఇంజినీరింగ్ కాలేజ్ నిర్ణీత 12 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. ఆ జట్టులో రవి 18, బాలకృష్ణ 17, సాయియోగేష్ 15 పరుగులతో రాణించారు. అనంతరం తమ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆర్ట్స్ కాలేజ్ జట్టు కేవలం 8.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఆ జట్టులో ఎన్.రాము 25, జి.రమణ 19 పరుగులతో రాణించారు.

జూనియర్స్ విభాగంలో 'పలాస జీజే కాలేజ్' జయకేతనం

బీ-గ్రౌండ్‌లో జూనియర్స్ విభాగంలో జరిగిన పోటీలో టెక్కలి ఐతమ్ పాలిటెక్నిక్ కాలేజ్‌తో జరిగిన తుది పోరులో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 9 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసి ట్రోఫీని సొంతం చేసుకుంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐతమ్ పాలిటెక్నిక్ కాలేజ్ నిర్ణీత 12 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 71 పరుగులు చేసింది. ఆ జట్టులో ప్రవీణ్ 13, రాహుల్ 17 పరుగులు చేశారు. బదులుగా బ్యాటింగ్ చేసిన పలాస జీజే కాలేజ్ కేవలం 7 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఆ జట్టులో సాహిల్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.


జూనియర్స్ రన్నర్స్ టెక్కలి ఐతమ్ పాలిటెక్నిక్ కాలేజ్ జట్టు

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు శనిలా దాపురించారు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

మందస: రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు శనిలా దాపురించారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఉద్దాన ప్రాంతమైన అంబుగాంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలేక చంద్రబాబు సైకోలా ప్రవర్తిస్తున్నారన్నారు. ఎల్లో మీడియాను పట్టుకుని నిజాలను అబద్ధాలుగా, మంచిని చెడుగా చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను చంద్రబాబు అవహేళన చేసి అపఖ్యాతి మూటగట్టుకున్నారన్నారు. మహిళలను సోమరులుగా చేస్తున్నారని ఆరోపించిన ఆయన తీరును ప్రజలు గుర్తించుకోవాలన్నారు. 2014లో డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తానని మోసం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్నారన్నారు. ఆసరా పథకాన్ని ఇప్పటికే రెండు విడతలుగా డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. జగనన్న మానసపుత్రిక సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా మారుతోందన్నారు. జన్మభూమి కమిటీలతో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు విసిగి వేసారిపోయారని, నేడు వలంటీర్లు, సచివాలయం వ్యవస్థతో ప్రజలకు అన్ని పథకాలూ సక్రమంగా అందుతున్నాయన్నారు. నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి పథకాలు చేరుతుండడంతో దళారీ వ్యవస్థకు మంగళం పాడడం జరిగిందన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న మంత్రి అప్పలరాజు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

అంబుగాం పంచాయతీకి చెందిన వందమంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. సర్పంచ్ తిరునగిరి వెంకాయమ్మ, సవరయ్య ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జి.కృష్ణారావు, బొడ్డు హేమరాజు, గుజ్జు సింహాచలం, చెలియా తారక్, అడవయ్య, బెహరా త్రినాథ్, బొడ్డు గిరిబాబు, రామారావు, గస్యా రంగయ్య, గుజ్జు చిన్నారావు తదితరులు పార్టీ విధానాలకు ఆకర్షితులమై చేరుతున్నట్టు ప్రకటించారు. వీరందరికీ మంత్రి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- డీఈవో పగడాలమ్మ

ఎచ్చెర్ల క్యాంపస్: జగనన్న అమ్మఒడి పథకంలో భాగంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి గార పగడాలమ్మ అన్నారు. ఎచ్చెర్లలోని అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ట్యాబ్‌లు వినియోగిస్తున్న తీరుపై విద్యార్థులతో శనివారం సమీక్షించారు. సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ రోణంకి జయప్రకాష్‌తో కలిసి పాఠశాలను సందర్శించారు. బైజ్యూస్ కంటెంట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, విషయ పరిజ్ఞానానికి కంటెంట్ దోహదం చేస్తోందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠ్యాంశాలను ట్యాబ్‌లో పొందుపర్చినట్లు చెప్పారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ట్యాబ్‌లో పాఠ్యాంశాలు గ్రహించాల్సిన అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. విద్యా సంబంధిత అంశాలకు మాత్రమే ట్యాబ్‌లు వాడాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ట్యాబ్ ద్వారా నేర్చుకున్న అంశాలను వివరించారు.


ట్యాబ్‌లో ఎడ్యుకేషన్ కంటెంట్ పరిశీలిస్తున్న డీఈవో పగడాలమ్మ

3,150 కిలోల పీడీఎస్ బియ్యం పట్టివేత

రణస్థలం: కోష్ట గ్రామంలో విజిలెన్స్ అధికారులు శనివారం దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ చేసి ఉంచిన 3,150 కిలోల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. దీనికి సంబంధించి విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రాంతీయ నిఘా, అమలు అధికారి ఎ.సురేష్ బాబు ఆదేశాల మేరకు విజిలెన్సు, రెవెన్యూ అధికారులు కోష్ట జంక్షన్‌లోని బొర్రా జగన్నాథం ఇంటి వద్ద కిరాణ దుకాణం వెనుక అక్రమంగా నిల్వ ఉంచిన 3,150 కిలోల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ రూ. 1,19,700 ఉంటుందన్నారు. బియ్యాన్ని చుట్టుపక్కల గ్రామాల లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయిస్తున్నట్టు విచారణలో తేలిందన్నారు. నిందితుడు జగన్నాథం వద్ద బియ్యాన్ని స్వాధీన పరచుకుని జె.ఆర్.పురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడిలో విజిలెన్స్ సిబ్బంది ఎస్.లక్ష్మీనారాయణ, ఈశ్వరరావు, సివిల్ సప్లయ్ డీటీ బి.హేమసుందర్ ఉన్నారు.


స్వాధీనం చేసుకున్న బియ్యం బస్తాలను పరిశీలిస్తున్న అధికారులు

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	54,930-00
బంగారం(22సి. 10గ్రా.)	50,350-00
వెండి (కిలో)	74,500-00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 547.00
విజయనగరం	రూ. 551.00
శ్రీకాకుళం	రూ. 551.00

చికెన్

బ్రాయిలర్		
లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹120	₹195	₹ 215

నృత్య పోటీల్లో చేతనప్రియ ప్రతిభ


అవార్డు ప్రదానం చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా బెంగళూరులోని రవిశంకర్ గురూజీ ఆశ్రమంలో జరిగిన పోటీల్లో శివశ్రీనృత్య కళానికేతన్‌కు చెందిన కొమ్ము చేతనప్రియ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని నృత్య దర్శకుడు ఆర్.శ్రీకాంత్ శనివారం తెలిపారు. ఈమెకు గురుపాదుకావనంలో నృత్య భూషణ్ అవార్డును ప్రదానం చేసినట్టు చెప్పారు.

ఫారం B బహిరంగ ప్రకటన

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టీ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 12)

శారదాంబిక పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టేకహోల్డర్స్‌కు గమనిక

క్రసం	వివరణ	వివరాలు
1	కార్పొరేట్ డెటార్ పేరు	శారదాంబిక పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్
2	కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేషన్ తేది	18-04-2004
3	కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేషన్ అయిన/నమోదు అయిన అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, విజయవాడ కంపెనీల చట్టం, 1956 క్రింద
4	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐటెండిటీ నం./లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నం.	CIN: U40100AP2004PTC050048
5	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఉంటే) చిరునామా	ప్లాట్ నం.15, రాధాకృష్ణ నగర్ కాలనీ, కొన్నా స్ట్రీట్ దగ్గర, PSNMH స్కూల్ ఎదురుగా, శ్రీకాకుళం, ఆం.ప్ర.532001, ఇండియా
6	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు తేది	03-02-2023
7	కార్పొరేట్ డెటార్ లిక్విడేషన్ ప్రారంభ తేది	03-02-2023
8	లిక్విడేటర్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబరు	పేరు: చారుదత్ పండరినాథ్ మరాతె రిజిస్ట్రేషన్ నం.:IBBI/IPA-001/IP-P00350/2017-18/10651.
9	బోర్డు వద్ద నమోదైన విధంగా లిక్విడేటర్ చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా: గోమేద్, 915, ఖారె టౌన్, ధరంపేట్, నాగ్‌పూర్-440010, ఇ-మెయిల్: CharuduttM@yahoo.co.in
10	లిక్విడేటర్‌తో ఉత్తర ప్రత్యుత్తరాల కోసం ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	చారుదత్ పండరినాథ్ మరాతె చిరునామా: గోమేద్, 915, ఖారె టౌన్, ధరంపేట్, నాగ్‌పూర్-440010, ఇ-మెయిల్: liquidator.saradambika@gmail.com
11	క్లెయిమ్‌ల దాఖలు కోసం ఆఖరి తేది	05-03-2023

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ముంబయి బెంచ్, ముంబయి వారు 03-02-2023న శారదాంబిక పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్ లిక్విడేషన్‌ను ప్రారంభించేందుకు ఉత్తర్వు జారీ చేసారని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
శారదాంబిక పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టేక్‌హోల్డర్లు ఐటమ్ నం.10కి ఎదురుగా తెలిపిన చిరునామాలో గల లిక్విడేటర్‌కు 05-03-2023 (మార్చి 05, 2023)న లేదా అలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవలసిందిగా కోరబడుతున్నారు.
ఫైనాన్షియల్ క్రెడిటార్లు రుజువుతో తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ విధానంలో మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లందరూ రుజువుతో తమ క్లెయిమ్‌లను స్వయంగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంలో దాఖలు చేయవచ్చును.
క్లెయిమ్స్‌కు తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే రుజువు దాఖలు చేస్తే జరిమానాలు విధించబడును.
ఒకవేళ స్టేక్‌హోల్డర్ లిక్విడేషన్ ప్రాసెస్ సమయంలో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయనట్లయితే, ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 క్రింద కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ సమయంలో అట్టి స్టేక్‌హోల్డర్‌చే దాఖలు చేయబడిన క్లెయిమ్‌లు సెక్షన్ 38 క్రింద దాఖలు చేయబడినట్లు భావించబడును.

తేది: 03-02-2023 లిక్విడేటర్ పేరు మరియు సంతకం:
ప్రదేశం: నాగ్‌పూర్ చారుదత్ పండరినాథ్ మరాతె

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, హెచ్.నెం.8, సింహ ద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 08942-270919, 270944

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) ప్రకారం నోటీసు (స్థిరాస్తి కొరకు)

క్రింది సంతకందారుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారు / సహ-ఋణగ్రహీతలకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.
సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత / హామీదారు / సహ-ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలలోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింది సంతకందారుడు లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత / హామీదారు / సహ-ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.
సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తితో వ్యవహారం చేసినచో ఋణగ్రహీత / హామీదారు / సహ-ఋణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు దానిపై గల వడ్డీ మొత్తాలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జికి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

నోటీసు, ఋణగ్రహీతల వివరములు

1) ఎచ్చెర్ల బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా ఫోన్ నెం.08942-281946
ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీమతి ఇలాకల వేణుమాధవి, భర్త. సూర్య నారాయణ, ఇంటి నెం.12-16-28, రామ మందిర్ దగ్గర, గూనపాలెం, శ్రీకాకుళం-532001. 2) శ్రీ సాంబరిక సూర్యనారాయణ, తండ్రి. నీలయ్య, ఇంటి నెం.12-16-28, గూనపాలెం, శ్రీకాకుళం-532001.
బకాయి సొమ్ము : తేది.30.01.2023 నాటికి రూ.15,10,707.30 పై (అక్షరాల పదిహేను లక్షల పది వేల ఏడు వందల ఏడు రూపాయల ముప్పై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ.
డిమాండ్ నోటీసు తేది : 08.11.2022 స్వాధీనం తీసుకున్న తేది : 31.01.2023
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర. శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలంలోని ఫరీద్‌పేట గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.572/31 భాగం మరియు 33 భాగం వద్ద గల 167 చ॥గ॥లుకు సమానమైన 139.62 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 10 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలోని శ్రీ కనక మహాలక్ష్మి రెసిడెన్సీ నందు మొదటి అంతస్తులోని (ఫ్లాట్ యొక్క విస్తీర్ణం - 840 చ॥అ॥లు) ఫ్లాట్ నెం.ఎఫ్-5 శ్రీమతి ఇలకల వేణు మాధవి గారికి చెందినది. మొత్తం భవనం హద్దులు : తూర్పు : ఫ్లాట్ ఎ-18, పడమర : సొసైటీ రోడ్డు, ఉత్తరం : ఫ్లాట్ నెం.బి-6, దక్షిణం : ఫ్లాట్ నెం.బి-8. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్-5 హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.ఎఫ్-6, దక్షిణం : ఫ్లాట్ నెం.ఎఫ్-4.

2) బలగ బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా ఫోన్ నెం.08942-225855
ఋణగ్రహీత యొక్క పేరు : శ్రీ వనుకు రామారావు, తండ్రి. దాలయ్య, నివాసం వీధి నెం.5, ఆదివారంపేట, బలగ, శ్రీకాకుళం.
సహ-దరఖాస్తుదారు : శ్రీమతి పి. పద్మావతి, భర్త. వనుకు రామారావు, నివాసం వీధి నెం.5, ఆదివారంపేట, బలగ, శ్రీకాకుళం.
సహ-పూచీదారు : శ్రీమతి ఇలకల వేణు మాధవి, భర్త. సూర్యనారాయణ, నివాసం డోర్ నెం.12-16-28, గూనపాలెం, గైనేటి వీధి, శ్రీకాకుళం.
బకాయి సొమ్ము : తేది.30.01.2023 నాటికి రూ.16,88,784.34 పై (అక్షరాల పదహారు లక్షల ఎనభై ఎనిమిది వేల ఏడు వందల ఎనభై నాలుగు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ.
డిమాండ్ నోటీసు తేది : 28.04.2022 స్వాధీనం తీసుకున్న తేది : 31.01.2023
స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం, ఎచ్చెర్ల, వరం లే-అవుట్ దగ్గర, కనకమహాలక్ష్మి గుడి దగ్గర, ప్లాట్ నెం.బి7 వద్ద గల 167 చ॥గ॥లులోని 1/17 వ వంతు 9.82 చ॥గ॥లు విస్తీర్ణం నందు శ్రీ కనక మహాలక్ష్మి రెసిడెన్సీ (గ్రూప్ హౌస్)లోని ప్లింత్ ఏరియా 840 చ॥అ॥లుతో ఉన్న క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జిన్ తో గల నివాసయోగ్యమైన భూమి మరియు భవనం శ్రీ వనుకు రామారావు గారికి చెందినది.
హద్దులు : తూర్పు : ఇతరుల యొక్క స్థలం, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.జి6, దక్షిణం : ఫ్లాట్ నెం.జి-4.

తేది : 31.01.2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం : శ్రీకాకుళం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీకాకుళం రీజియన్


మూడు మహిళా మార్ట్‌లు ఏర్పాటుకు చర్యలు

- డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్


మార్ట్‌ను పరిశీలిస్తున్న పీడీ విద్యాసాగర్, సీఈవో వెంకట్రామన్

నరసన్నపేట: జిల్లాలో మరో మూడు మహిళా మార్ట్‌లు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ డీవీ విద్యాసాగర్ తెలిపారు. నరసన్నపేటలోని మహిళా మార్ట్‌ను జెడ్పీ సీఈవో వెంకట్రామన్‌తో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ.. నరసన్నపేటలో మహిళా మార్ట్ పనితీరు బాగుందన్నారు. శ్రీకాకుళం అర్బన్‌తో పాటు పలాస, కోటబొమ్మాళిలో మహిళా మార్ట్‌లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీటి ద్వారా మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెరుగుతోందన్నారు. ప్రయోగాత్మకంగా నరసన్నపేటలో జనవరి తొమ్మిదో తేదీన ప్రారంభించిన మార్ట్‌లో సేల్స్ బాగున్నాయని.. మరింత పెరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు. వీరి వెంట వాటర్ షెడ్ ఏపీడీ మెండ జయరాం ఉన్నారు.

బెదిరిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు


కలెక్టరేట్ వచ్చిన ఆదివాసీ జేఏసీ నాయకులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో బెంతు ఒరియాలు లేరని దశాబ్దాల కాలంగా పోరాటం చేస్తున్న తమకు నకిలీ బెంతు ఒరియాలు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆదివాసీ సంఘాల జేఏసీ ప్రతిధులు వాపోయారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్‌ను తన చాంబర్‌లో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. బెంతు ఒరియాల సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉండగా.. జిల్లాలో వారికి ఎస్టీ సర్టిఫికెట్లను కొంతమంది అధికారులు మంజూరు చేయడం తగదన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సవర రాంబాబు, సవర జగన్, యర్ర రాజు, గురడి అప్పన్న, గేదెల శేషగిరి తదితరులున్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

PLOTS & FLATS FOR SALE
■ తగరపువలస, కాపులుప్పాడ పైడిభీమవరం, స్టీల్‌ప్లాంట్ దగ్గరలో ఉడా అప్రూవ్డ్ Plots మరియు మధురవాడ, తగరపువలస దగ్గర గేటెడ్ కమ్యూనిటీ Flats బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం కలదు. ఫోన్ : 63004 40267 [V-776963]

TO-LET
■ శ్రీకాకుళం టౌన్ RTC కాంప్లెక్ దగ్గరలో పాలకొండ రోడ్డు KVR ట్రావెల్స్ ప్రక్క లైను 2000 SFT గల II ఫ్లోర్ బిల్డింగ్ (కాలేజీలకు, స్కూల్స్, ఆఫీసులకు, కంప్యూటర్ సెంటర్స్, క్లీనిక్‌లకు, కోచింగ్ సెంటర్స్‌కు) అద్దెకు ఇవ్వబడును. సం॥ప్ర॥ సెల్: 9490564635 [S-756356]

Services
BUSINESS OFFER
■ LARGE SCALE FDI FUNDS Hits from 8CR & Above @ 4% P.A Against Property, Industries, Business, Shares, Mega Projects, Real Estates, Educational Groups pH.9733522923 [HA-28617]

ASTROLOGY
■ ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ నేర్పబడును. తేది.12-02-23, ఫోన్: 99666 66659, www.icasindia.org [V- 7327]

WANTED
■ MALE/FEMALE ANY DEGREE HOLDERS M.S office knowledge. Work at Srikakulam. Contatct : VIJAY CONSTRUCTIONS & CONSULTANTS G.T.Road, Srikakulm. Cell: 9849216416 [S- 1190988]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ వైజాగ్ ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు కుక్స్, నర్సులు, కేర్‌టేకర్స్, ఆయాలు, వార్డ్ బోయ్స్ కావలెను. జీతం + వసతి + భోజనం కల్పించబడును. ఫోన్: 92906 35086 [V- 3840]

■ Wanted Female Bank Staff for operations manager, Receptionist computer Operator, Digital marketing manager, Qlf : Degree, B.Tech, MBA, in any Stream Age : 19 to 25 Years, Sal : 15k to 20k Freshers can also apply & Wanted Tution Teacher for 4th Std. KID. FREE TRAINING & JOB, FREE FOOD & ACCOMMODITION. will be provide. Ph : 79977 85444 [V-776965]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-834]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779877]

■ టీమ్ లీడర్స్ కావలెను. స్మార్ట్ ఫోన్ ఉండి మీ ఇంటి నుండి మీ ఫ్రీ టైమ్‌లో పనిచేయండి జీవితాన్ని అద్భుతంగా మార్చుకోండి. వివరములకు సంప్ర: 9848604276 [P-1144953]

■ నెల్లూరు టౌన్ నందు పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. రూం ఫ్రీ, జీతం: 11,500/-+ PF, ESI కలదు. నెలకు 4 సెలవులుకలవు. 8008359490, 8790409528. [NA-5322]

■ వైజాగ్ పరిసర ప్రాంతాలలో వృద్ధులకు సేవ చేయుటకు (24గంటలు) ఆడవారు & మగవారు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. ఫోన్: 95530 22344 [V- 726]

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ J.Group కంపెనీ హైదరాబాద్‌లో పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000 to 40,000/- + కమీషన్. Qualification: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్: 9666688883. [HA-718]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr, Q: 5th- డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd, Ph: 7995984445 [HA-935]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 16K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 7569955551, 9848571888. [H-786829]

■ హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు 45 సం॥లోపు ఆడ పనివాళ్ళు కావలెను. జీతం: 15,000/-, భోజన వసతి కల్పించబడును. ఫోన్: 9063005675. [HA-13889]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-10072]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792805]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.